


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- ❖ ప్రశ్నించేవాడే..... ఓ **పెద్ద** ప్రశ్న.

- ❖ మొట్టమొదటి **సం'దేహమే'** ...దేహం.

- ❖ జీవితాంతం అర్ధం **కానిది** ....... జీవితమే.

- ❖ ఆర్తి **నిజమైతే**.. జ్ఞానం దానికదే సమకూరుతుంది.

- ❖ పరమాత్మకు, జీవాత్మకు మధ్యనున్న **మర్మం** ...చర్మం.

- ❖ జగత్తులో దేవుడు ఉండడు., జగత్తు **మొత్తంగా** ఉన్నాడు.

- ❖ మానవుడిగా 'దిగి' వచ్చిన నీవు.. మాధవుడుగా '**ఎదిగి**' వెళ్లాలి.

- ❖ పునర్జన్మ లో కొత్త శరీరమే కాదు, కొత్త **ప్రపంచమే** ఏర్పడుతుంది.

- ❖ బహిర్ముఖంగా మేలు పొందాలి అంటే.. **అంతర్ముఖంగా** మేల్కోవలసిందే.

- ❖ అహం **విడిచి** తింటే కంచంలో అన్నం కూడా భగవత్ **ప్రసాదమే** అవుతుంది.

- ❖ నామరూపాలకు అతీతుడు **కానంతవరకు**, జనన మరణాలకు అతీతుడు **కాలేడు**.

- ❖ **సాక్షిగా** తన జీవితాన్ని తాను చూడగలిగితే చాలు., అంతకు మించిన **ఆధ్యాత్మికత** లేదు.